# మూల్యాంకనం

1. ఓ విద్యార్థి రాసిన సమాధాన పత్రాన్ని ముగ్గురు ఉపాధ్యాయులు దిద్దినప్పటికీ ఒకే మార్కులు వచ్చాయి. ఈ మదింపులోని ప్రశ్నా పత్రానికున్న విశిష్ట లక్షణం?

   ఎ) సప్రమాణత   బి) విశ్వసనీయత   సి) వస్త్వాశ్రయత   డి) విచక్షణ శక్తి

2. విద్యార్థికి ఉన్న విద్యాత్మక, విద్యేతర సాధనా స్థాయిని నిర్ణయించడాన్ని ఏమంటారు?

   ఎ) మాపనం   బి) వికాసం   సి) పరీక్షించడం   డి) మూల్యాంకనం

3. ఉపాధ్యాయ నిర్మిత పరీక్షలు?

   ఎ) పబ్లిక్ పరీక్షలు   బి) అర్ధ వార్షిక పరీక్షలు   సి) యూనిట్ పరీక్షలు   డి) పోటీ పరీక్షలు

4. వ్యక్తుల అభిరుచి, వైఖరి, అభిప్రాయాలు మొదలైన వాటి గురించి సమాచారం సేకరించడానికి ఉపయోగించే పత్రం?

   ఎ) ప్రశ్నావళి   బి) చెక్‌లిస్ట్   సి) రేటింగ్‌స్కేలు   డి) సాంఘిక మాపనం

5. 'మూల్యాంకనం అంటే ఎంపిక చేసిన లక్ష్యాల దృష్ట్యా ఓ దానిని వర్ణించడం, ఆ వర్ణించింది ఎంత వరకు గ్రహించవచ్చో, ఎంత వరకు తగినదో నిర్ణయించడం' అని అన్నది ఎవరు?

   ఎ) బ్లూమ్ అనుచరులు   బి) థారన్‌డైక్, హేగెన్   సి) థరస్టన్   డి) కొఠారీ కమిషన్

6. విద్యార్థికి ఉన్న సాధన సామర్థ్యాన్ని మదింపు చేసే మూల్యాంకన సాధనం?

   ఎ) అభిరుచి శోధిక   బి) మౌఖిక పరీక్ష   సి) సాధన నికష   డి) లోపనిధాన నికష

7. విద్యా ప్రక్రియలో ముఖ్యమైన విషయం?

   ఎ) లక్ష్యాలు   బి) అభ్యసనానుభవాలు   సి) మూల్యాంకనం   డి) పైవన్నీ

8. వ్యక్తి ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలను వర్ణించడానికి ఉపయోగపడే రాత పత్రం?

   ఎ) ఎనక్డోటల్ రికార్డు   బి) చెక్‌లిస్ట్   సి) ఇంటర్వ్యూ   డి) సాధన నికష

9. కింది వాటిలో పరిమాణాత్మక విలువను తెలిపేది?

ఎ) మూల్యాంకనం   బి) నిర్ణయం   సి) మాపనం   డి) నికష

10. గణితంలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులు వరుసగా సాంఘిక శాస్త్రంలో అతి తక్కువ మార్కులు పొందితే ఈ రెండు విషయాల మధ్య ఉన్న కోటి సహసంబంధ గుణక విలువ?

ఎ) .05   బి) –1   సి) +1   డి) 0

11. వస్త్వాశ్రయతను సాధించడానికి నికషల్లో ఎలాంటి ప్రశ్నలను చేర్చాల్సిన అవసరం ఉంది?

ఎ) వ్యాసరూప ప్రశ్నలు   బి) విషయతంత్ర ప్రశ్నలు

సి) పరిపృచ్ఛ   డి) ప్రశ్నావళి

12. విద్యా ప్రక్రియలో మూడు పరస్పర ప్రభావిత భాగాలు ఉన్నాయి. అందులో అభ్యసనానుభవాలు, మూల్యాంకనం అనేవి రెండు భాగాలు అయితే మూడో భాగం?

ఎ) స్పష్టీకరణ   బి) ఉద్దేశాలు

సి) లక్ష్యాలు   డి) విలువలు

13. ఓ వ్యక్తితో ముఖాముఖి మాట్లాడడం వల్ల సమాచారాన్ని రాబట్టే విధానాన్ని ఏమంటారు?

ఎ) పరిపృచ్ఛ   బి) మౌఖిక పరీక్ష   సి) ప్రశ్నావళి   డి) రేటింగు స్కేలు

14. బహుళైచ్ఛిక ప్రశ్నల ఉపయోగం?

ఎ) సమాధానాలు ఊహించొచ్చు   బి) విశ్వసనీయత ఎక్కువ

సి) భావ వ్యక్తీకరణకు అవకాశం   డి) ఏదీకాదు

15. ఓ విద్యార్థి (లేదా) తరగతిలోని మొత్తం విద్యార్థుల నిర్దుష్టమైన బల, దర్బలాంశాలను కనుక్కోవడానికి పాఠం ప్రారంభించే ముందు చేసే మూల్యాంకన విధానం

ఎ) సంకలన మూల్యాంకనం   బి) రూపన మూల్యాంకనం

సి) లోప నిధాన మూల్యాంకనం   డి) ప్రగుక్తిక మూల్యాంకనం

16. పాఠ్య విషయం, బోధనా లక్ష్యాలు, వివిధ రూపాల ప్రశ్నలకు సముచిత భారత్వాలను తెలిపే పట్టిక?

ఎ) కఠినతా స్థాయి పట్టిక   బి) బ్లూప్రింట్

సి) విషయ భారత్వ పట్టిక   డి) ఏదీకాదు

17. విద్యార్థి మానసిక స్థాయిని, అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయుడు తన విద్యాబోధన కార్యక్రమాలను నిర్ణయించుకునే విధానాన్ని ఏ మూల్యాంకనంగా భావిస్తారు?

ఎ) రూపణ | బి) సంకలన
సి) లోపనిధాన | డి) ప్రాగుక్తిక

18. మూల్యాంకనంలో సాధన నికష లక్షణం?

ఎ) జవాబులు రాయడానికి కాలపరిమితి లేదు | బి) ప్రామాణికంగా ఉండకపోవడం
సి) విద్యార్థుల వర్గీకరణకు ఉపయోగం | డి) విద్యార్థుల అభ్యసన లోపాలను కనుగొనడం

19. ఇంక్-బ్లాట్ పరీక్ష దేన్ని మూల్యాంకనం చేస్తుంది?

ఎ) విద్యార్థి ప్రవర్తన | బి) విద్యార్థి సాంఘిక సర్దుబాటు
సి) విద్యార్థి అభిరుచి | డి) విద్యార్థి సాధన

20. నాణ్యతగల పరిమితి మాపనోపకరణంగా పనిచేసే మూల్యాంకనం?

ఎ) సంగ్రహ | బి) లోప నిదాన
సి) రూపణ | డి) ప్రాగుక్తిక

21. పూరక ప్రశ్నలు రూపొందించడానికి ముఖ్య సూచన?

ఎ) కీలక పదాన్ని లోపింపచేసి అక్కడ ఖాళీ ఇవ్వాలి
బి) అన్ని ఖాళీల పొడవులు సమానంగా ఉండాలి
సి) ఒకే వాక్యంలో ఒకటి కంటే ఎక్కువ ఖాళీలు ఉండొద్దు
డి) పైవన్నీ

22. సంకలన మూల్యాంకనంలో కింది వాటిలో వేటికి చోటు లేదు?

ఎ) పర్యవేక్షకులు | బి) ఉపాధ్యాయుల ప్రతిస్పందన
సి) తల్లిదండ్రుల అభిప్రాయాలు | డి) ఏదీకాదు

23. విద్యార్థికి చెందిన ఉద్దేశాల, దృక్పథాల గురించిన సమాచారాన్ని సేకరించే మూల్యాంకన సాధనం?

ఎ) రాత పరీక్ష బి) మౌఖిక పరీక్ష సి) లోపనిధాన నికష డి) ఏదీకాదు

24. ఓ పాఠ్యాంశానికి సంబంధించి విద్యార్థి సామర్థ్య, బలహీనతల్ని మాపనం చేసే విధానాన్ని ఏ మూల్యాంకనం అంటారు?

ఎ) లోపనిధాన    బి) మౌఖిక
సి) సమగ్ర    డి) ప్రాగుక్తిక

25. ఒకే నికషను అనేక పర్యాయాలు విద్యార్థులకు నిర్వహించినప్పుడు ఒకే ఫలితాలను ఇస్తే ఆ నికషకు ఉన్న లక్షణం?

ఎ) సప్రమాణత    బి) వస్త్వాశ్రయత
సి) విశ్వసనీయత    డి) ఆచరణాత్మకత

26. కిందివాటిలో లోప నిర్ధారణ మూల్యాంకనంలోని సోపానం?

ఎ) మౌళికమైన అభ్యసన అంశాల గుర్తింపు
బి) అంశాల్లో అంతర్గత నైపుణ్యాల గుర్తింపు
సి) నైపుణ్యాల విశ్లేషణకనుగుణంగా పరీక్షాంశాలు
డి) పైవన్నీ

27. విద్యార్థి ప్రగతిని మదింపు చేయడానికి ఉపాధ్యాయుడు అనుసరించే విధానం?

ఎ) యూనిట్ పరీక్షలు    బి) నిర్మాణాత్మక మూల్యాంకనం
సి) లోపనిర్ధారణ నికష    డి) సమగ్ర మూల్యాంకనం

28. ప్రధాన భావనలతో ఏకీకరణం చేసిన ప్రణాళికాబద్ధమైన పాఠ్యభాగాన్ని ఏమంటారు?

ఎ) నికష    బి) యూనిట్    సి) పరీక్ష    డి) మాపనం

29. పూరక ప్రశ్నలు రూపొందించడానికి ఏ సూచనలు పాటించాలి?

ఎ) వీలైనన్ని ఖాళీలు ఇవ్వాలి    బి) సమాధానాన్ని బట్టి ఖాళీ పొడవు ఉండాలి
సి) వాక్యం ప్రారంభంలో ఖాళీలు ఇవ్వాలి    డి) ఏదీకాదు

30. విద్యార్థుల ప్రతిస్పందన, ఉపాధ్యాయుల ప్రతిస్పందన, పర్యవేక్షకులు, తల్లిదండ్రుల అభిప్రాయాలకు స్థానం ఉన్న మూల్యాంకనం?

ఎ) రూపణ    బి) సంకలన    సి) లోపనిధాన    డి) ప్రాగుక్తిక

31. బహుళైచ్ఛిక ప్రశ్నలు రూపొందించడంలో ముఖ్యమైన సూచన?

ఎ) అన్ని సమాధానాలు సరైనవే అనిపించాలి

బి) సరైన సమాధానాలు ఎక్కువగా ఉండాలి

సి) ప్రత్యామ్నాయ సమాధానాల సంఖ్య సమానంగా ఉండొద్దు

డి) పైవన్నీ

32. నేటి విద్యార్థి భవిష్యత్తులో ఏ సబ్జెక్టులను విజయవంతంగా అధ్యయనం చేయగలడో తెలుసుకోవడానికి తగిన మూల్యాంకనం?

ఎ) నియత

బి) సంగ్రహ

సి) లోపనిధాన

డి) ప్రాగుక్తిక

33. ప్రశ్నాపత్ర నిర్మాణంలో వాడే బ్లూప్రింట్ ఏ అంశానికి ప్రాధాన్యత ఇవ్వదు?

ఎ) ప్రశ్నల రకాలు

బి) ప్రశ్నల భారత్వం

సి) బోధన లక్ష్యాలు

డి) పాఠ్యాంశాలు

34. బోధనా సమయంలో ప్రతిపుష్టి(feedback)ని అందించేది?

ఎ) లోపనిర్ధారణ మూల్యాంకనం

బి) రూపణ మూల్యాంకనం

సి) సంకలన మూల్యాంకనం

డి) ప్రాగుక్తిక మూల్యాంకనం

35. ప్రశ్న పత్రంలో నిష్పక్షపాతంగా మదింపు చేయడానికి వీలయ్యే ప్రశ్నలు?

ఎ) వ్యాసరూప ప్రశ్నలు

బి) లఘు సమాధాన ప్రశ్నలు

సి) విషయాత్మక ప్రశ్నలు

డి) అతి లఘు సమాధాన ప్రశ్నలు

36. విద్యార్థికి తెలిసిన పూర్వజ్ఞానాన్ని పునాదిగా తీసుకుని, ఓ కొత్త పాఠ్యాంశ పరిధిలోని మౌలిక భావాలని మూల్యాంకనం చేయడం?

ఎ) ప్రాగుక్తిక మూల్యాంకనం

బి) రూపణ మూల్యాంకనం

సి) లోపనిర్ధారణ మూల్యాంకనం

డి) సంకలన మూల్యాంకనం

37. భావ వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి తోడ్పడే ప్రశ్నలు?

ఎ) విషయతంత్ర ప్రశ్నలు

బి) వ్యాసరూప ప్రశ్నలు

సి) ఖాళీలు

డి) జతపరచడం

38. ఆచరణాత్మకతను నిర్ణయించే అంశాలు?

ఎ) నిర్మాణ సౌలభ్యం

బి) నిర్వహణ సౌలభ్యం

సి) సరిదిద్దడంలో సౌలభ్యం

డి) పైవన్నీ

39. మూల్యాంకన లక్షణం?

ఎ) అవిరళ ప్రక్రియ
బి) నిర్ణయాత్మకమైంది
సి) సమగ్రమైంది
డి) పైవన్నీ

40. కింది వాటిలో మూల్యాంకన ప్రక్రియ?

ఎ) సమాచార సేకరణ
బి) సమాచార వ్యాఖ్యానం
సి) తీర్పును రూపొందించడం
డి) పైవన్నీ

41. 'ఎంపిక చేసిన లక్షణాల దృష్ట్యా వర్ణించడం, వర్ణించినది ఎంతవరకు తగినదో నిర్ణయించడమే మూల్యాంకనం' అనేది ఎవరి అభిప్రాయం?

ఎ) క్రాత్‌వోల్-బ్లూమ్
బి) మొదలియార్-థారన్‌డైక్
సి) హేగెన్-థారన్‌డైక్
డి) థారన్‌డైక్-బ్లూమ్

42. విద్యా ప్రక్రియలో భాగం?

ఎ) అభ్యసన అనుభవాలు
బి) లక్ష్యాలు
సి) మూల్యాంకనం
డి) పైవన్నీ

43. విద్యార్థి సాంఘిక సర్దుబాటును మూల్యాంకనం చేయడంలో తోడ్పడేవి?

ఎ) అంచనా మాపని
బి) ఎనక్టోటర్ రికార్డు
సి) చెక్‌లిస్ట్
డి) ఇంటర్వ్యూ

44. విద్యా ప్రక్రియలోని భాగాల్లో కీలకమైనవి?

ఎ) అభ్యసన అనుభవాలు
బి) లక్ష్యాలు
సి) మూల్యాంకనం
డి) ఏదీకాదు

45. వ్యక్తి ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలని వర్ణించిన రాత పత్రం?

ఎ) ఎనక్టోటల్ రికార్డు
బి) చెక్‌లిస్ట్
సి) సాంఘిక మాపనం
డి) ఇంటర్వ్యూ

46. మూల్యాంకనం వల్ల ఉపయోగం?

ఎ) విద్యార్థుల ఎంపికకు
బి) విద్యార్థుల ప్రమాణ స్థాయిని నిర్ణయించడానికి
సి) ఉపాధ్యాయుల బోధనకు మార్గదర్శనం చేయడం
డి) పైవన్నీ

47. నైపుణ్యాన్ని సాధించడంలో ఉండే ప్రతిబంధకానికి గల కారణాన్ని తెలుసుకొనేందుకు నిర్వహించే నికష?

ఎ) సాధన నికష బి) యూనిట్ నికష సి) వార్షిక నికష డి) లోపనిధాన నికష

48. మూల్యాంకన విధానంలో మొదటి సోపానం?

ఎ) లక్ష్యాలను గుర్తించడం బి) బోధనాంశం ఎన్నుకోవడం

సి) అభ్యసనానుభవాలు కల్పించడం డి) మూల్యాంకన సాధనాల ఎంపిక

49. విద్యార్థుల్లో కౌశలాలను మాపనం చేయడానికి ఉపయోగించే పరీక్షలు

ఎ) మౌఖిక పరీక్ష బి) రాత పరీక్ష సి) ప్రయోగాత్మక పరీక్ష డి) పైవన్నీ

50. 'బోధన-అభ్యసన ప్రక్రియ' జరుగుతున్నప్పుడు చేసే మూల్యాంకనం?

ఎ) సంకలన మూల్యాంకనం బి) నియత మూల్యాంకనం

సి) లోప నిధాన మూల్యాంకనం డి) ఏ మూల్యాంకనం చేయలేదు

51. విద్యార్థి ప్రతి ఏటా పొందిన వాస్తవ ప్రగతిని నమోదు చేసే రికార్డు?

ఎ) ఎనగ్డోటల్ రికార్డు బి) క్యుములేటివ్ రికార్డు

సి) టీచింగ్ రికార్డు డి) ఫ్లాష్ కార్డు

52. ప్రకల్పన పద్ధతిలో ఒక కార్యక్రమాన్ని పూర్తి చేసి మూల్యాంకనం చేయడాన్ని ఏమంటారు?

ఎ) రూపణ మూల్యాంకనం బి) సంగ్రహ మూల్యాంకనం

సి) లోపనిధాన మూల్యాంకనం డి) ప్రాజెక్టు మూల్యాంకనం

53. పాఠ్యాంశ బోధనకు ముందు చేసే మూల్యాంకనం?

ఎ) నియత మూల్యాంకనం బి) లోపనిధాన మూల్యాంకనం

సి) సంకలన మూల్యాంకనం డి) రూపణ మూల్యాంకనం

54. ఏ మూల్యాంకనంలో విద్యార్థి సహజ సామర్థ్యాలను అన్వేషిస్తారు?

ఎ) ప్రాగుక్తిక మూల్యాంకనం బి) లోపనిధాన మూల్యాంకనం

సి) నియత మూల్యాంకనం డి) సంగ్రహ మూల్యాంకనం

55. విశ్వసనీయత అంటే నిలకడ అని అభిప్రాయ పడినవారు?

ఎ) బ్లూవ్ బి) కొఠారీ సి) హేగెన్ డి) రాస్

56. మౌఖిక పరీక్షల వల్ల ఉపయోగం?

ఎ) ఉచ్చారణ దోషాలు తెలుసుకోవచ్చు బి) పూర్వజ్ఞానాన్ని పరీక్షించొచ్చు

సి) విషయ అవగాహనను పరీక్షించొచ్చు డి) పైవన్నీ

57. మూల్యాంకన పద్ధతిలో చివరి సోపానం?

ఎ) మూల్యాంకనం బి) ఫలితాల వ్యాఖ్యానం

సి) తరువాతి కార్యక్రమాన్ని రూపొందించడం డి) మూల్యాంక సాధనాల ఎంపిక

58. ఇండియాలో బ్రిటిష్ విద్యా విధానం ప్రవేశ పెట్టిన కాలం నుంచి నేటికీ అమలులో ఉన్న ప్రశ్నలు?

ఎ) విషయతంత్ర ప్రశ్నలు బి) లఘుసమాధాన ప్రశ్నలు

సి) వ్యాసరూప ప్రశ్నలు డి) సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

59. క్విజ్, స్లిప్‌టెస్ట్‌లు ఏ మూల్యాంకనానికి చెందుతాయి?

ఎ) నియత మూల్యాంకనం బి) సంకలన మూల్యాంకనం

సి) లోపనిధాన మూల్యాంకనం డి) ప్రాగుక్తిక మూల్యాంకనం

60. ఇండియాలో 'విషయతంత్ర పరీక్షలు' ప్రవవేశపెట్టాలని ఎవరు సూచించారు?

ఎ) మేసియా బి) బ్లూమ్

సి) మొదిలియార్ డి) ఆర్.హెచ్.దవే

61. పరీక్షా విధానంలో 15 శాతం నుంచి 40 శాతం వరకు విషయ తంత్ర ప్రశ్నలుండాలని సూచించిన కమిషన్?

ఎ) కొఠారి బి) మొదలియార్

సి) జనార్ధన్‌రెడ్డి డి) రాంమూర్తి

62. మూల్యాంకనం = మాపనం+..........?

ఎ) నిర్ణయం బి) పరీక్ష

సి) న్యాయ నిర్ణయం డి) ఏదీకాదు

63. స్వేచ్ఛాపూరిత సమాధానం కోరే పరీక్షలు?

ఎ) విషయ తంత్ర ప్రశ్నలు
బి) జతపరచడం
సి) ఖాళీలు
డి) వ్యాసరూప ప్రశ్నలు

64. 'ఆత్మాశ్రయత' తగ్గించడం ఏపరీక్షల ప్రధాన ధ్యేయం?

ఎ) వ్యాసరూప ప్రశ్నలు
బి) సంక్షిప్త సమాధాన ప్రశ్నలు
సి) విషయతంత్ర ప్రశ్నలు
డి) ఏవీకాదు

65. కింది వాటిలో విషయనిష్ఠ పరీక్ష?

ఎ) జతపరచడం
బి) సత్యాసత్య ప్రశ్నలు
సి) బహుళైచ్ఛిక ప్రశ్నలు
డి) పై వన్నీ

66. పాండిత్యేతర పరీక్షలకు ఉదాహరణ?

ఎ) నికషలు
బి) మౌఖిక పరీక్షలు
సి) మూర్తిమత్వ పరీక్షలు
డి) ఏదీకాదు

67. వ్యాసరూప పరీక్షల ఉపయోగం?

ఎ) విద్యార్థులు స్వేచ్ఛగా సమాధానాలు రాయవచ్చు
బి) విద్యార్థుల భాషా పరిజ్ఞానాన్ని పరీక్షించొచ్చు
సి) విద్యార్థుల సృజనాత్మకతను పరీక్షించొచ్చు
డి) పైవన్నీ

68. త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షలు ఏ మూల్యాంకనం కిందకు వస్తాయి?

ఎ) నియత మూల్యాంకనం
బి) సంకలన మూల్యాంకనం
సి) లోపనిధాన మూల్యాంకనం
డి) ప్రాగుక్తిక మూల్యాంకనం

69. కింది వాటిలో పరిశీలనాధార మూల్యాంకన సాధనం?

ఎ) సాంఘిక మాపనం
బి) వ్యాసరూప ప్రశ్నలు
సి) యూనిట్ నికష
డి) సాధన నికష

70. కింది వాటిలో ఉత్తమ మూల్యాంకన లక్షణం?

ఎ) ఆత్మాశ్రయత
బి) విచక్షణా శక్తి
సి) అసమానత
డి) పైవన్నీ

71. ఓ నికష ఏ విషయాన్ని పరీక్షించడానికి తయారుచేశారో..అదే విషయాన్ని పరీక్షించినట్లయితే ఆ నికషకున్న లక్షణం?

ఎ) సప్రమాణత  బి) విశ్వసనీయత  సి) ఆచరణాత్మకత  డి) పైవన్నీ

## సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) సి | 2) డి | 3) సి | 4) ఎ | 5) బి | 6) సి |
| 7) డి | 8) ఎ | 9) సి | 10) బి | 11) బి | 12) సి |
| 13) ఎ | 14) బి | 15) సి | 16) బి | 17) ఎ | 18) సి |
| 19) బి | 20) సి | 21) డి | 22) డి | 23) ఎ | 24) ఎ |
| 25) సి | 26) డి | 27) డి | 28) బి | 29) డి | 30) బి |
| 31) ఎ | 32) డి | 33) బి | 34) బి | 35) డి | 36) ఎ |
| 37) బి | 38) డి | 39) డి | 40) డి | 41) సి | 42) డి |
| 43) బి | 44) బి | 45) ఎ | 46) డి | 47) డి | 48) ఎ |
| 49) సి | 50) బి | 51) బి | 52) బి | 53) బి | 54) ఎ |
| 55) డి | 56) డి | 57) సి | 58) సి | 59) ఎ | 60) బి |
| 61) బి | 62) సి | 63) డి | 64) సి | 65) డి | 66) సి |
| 67) డి | 68) బి | 69) ఎ | 70) బి | 71) ఎ | |